PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

గురువారం 05-02-2026 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 156 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

# మన సహనమే విజయానికి బాట




- విమర్శలు వచ్చినా ఓర్పుతో సహించాం
- అదే ఇప్పుడు మనలను ముందకు తీసుకెళ్లింది
- అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ప్రధాని మోడీ
- ఎన్‌డిఎ సమావేశంలో మోడీని సన్మానించిన ఎంపిలు

ఇంతకాలం సహనంగా ఉన్నందువల్లనే అమెరికాతో వాణిజ్య ఒప్పందం అమనకు అనుకూలంగా మారిందని ప్రధాని మోడీ అన్నారు. ఇది ఓ చారిత్రాత్మక ముందడుగగా ఆయన అభివర్ణించారు. ఎన్ని విమర్శలు వచ్చినా తట్టుకుని ఓర్పుతో ఓపిక పట్టామని అన్నారు. అమెరికాతో భారత్ కుదుర్చుకున్న చారిత్రక వాణిజ్య ఒప్పందంపై ఎన్డీఏ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు.భారత్, అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందాన్ని(ట్రేడ్ డీల్) 'ఈ శతాబ్దపు అతిపెద్ద ఒప్పందం'గా ప్రధాని మోదీ అభివర్ణించారు. ఇది అంతర్జాతీయంగా పెరుగుతున్న భారత దేశ ప్రాముఖ్యతను మరింత పెంచుతుందని తెలిపారు. 2లో..

## బుల్ బుల్లెట్ పరుగు..

### మదుపర్ల సంపద 12 లక్షల కోట్లు పైకి



ముంబయి: చాలా రోజుల తర్వాత దేశీయ స్టాక్ మార్కెట్‌లో కొత్త ఉత్సాహం కనిపించింది. ఎన్నాళ్లగానో వేచి చూస్తున్న అమెరికాతో ట్రేడ్ డీల్‌పై స్పష్టత రావడంతో దలాల్ స్ట్రీట్‌లో బుల్ రంకెలేసింది. ఉదయం మార్కెట్ ప్రారంభమైనప్పటి నుంచి చివరి వరకు బుల్లెట్‌లా బుల్ రన్ కొనసాగింది. 2లో..

## చట్టాలను పాటించకపోతే..

### దేశం నుంచి వెళ్లిపోండి: మెటాపై సుప్రీం ఆగ్రహం




దిల్లీ: ప్రైవసీ పాలసీ విషయంలో వాట్సప్ మాతృ సంస్థ మెటా పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 'మీరు మా దేశ గోప్యతతో ఆడుకోలేరు. మా డేటాలోని ఒక్క అంకెను కూడా పంచుకోవడానికి మేం అనుమతించం. ఒకవేళ దేశ చట్టాలను పాటించకపోతే భారత్‌ను వీడి వెళ్లొచ్చు' అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హెచ్చరించారు. 2021లో వాట్సప్‌లో గోప్యతా విధానానికి సంబంధించిన ఓ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది.తమ వాణిజ్య ప్రయోజనాల కోసం వాట్సప్ వినియోగదారుల డేటాను మెటాతో పంచుకుంటోందని.. ఇది దోపిడీ కిందకే వస్తుందని ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. 2లో..

## ఎయిరిండియా డ్రీమ్‌లైనర్‌కు తప్పిన ప్రమాదం

ఇంధన స్విచ్‌లో లోపాన్ని గుర్తించిన పైలట్
బెంగళూరులో నిలిపివేత



దిల్లీ: ఎయిరిండియా బోయింగ్ 787-8 విమానం ఇంధన నియంత్రణ వ్యవస్థలో లోపం ఉందని పైలట్ గుర్తించడంతో అది బెంగళూరులో దిగిన వెంటనే క్షుణ్నంగా తనిఖీలు చేపట్టారు. ఈ విమానం 200 మందికి పైగా ప్రయాణికులతో లండన్‌లోని హీత్రూ నుంచి సోమవారం ఉదయం బెంగళూరుకు చేరుకుంది. విమానం ఎడమవైపు ఇంజిన్ 'రన్' నుంచి 'కటాఫ్'కు మారిపోయిందని, దానిని లాక్ చేయడం వీలు కావడం లేదని పైలట్ సమాచారం ఇచ్చారు. 2లో..

## అధిక ధరలకు మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకోవాలి: పవన్‌కల్యాణ్



అమరావతి: మద్యం దుకాణాల్లో ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయాలు జరుగుతున్నట్లు ఫిర్యాదులు వచ్చాయని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. కాకినాడతో పాటు రాష్ట్రం నలుమూలల నుంచి ఈ తరహా ఫిర్యాదులు అందాయని తెలిపారు. అధిక ధరలకు మద్యం విక్రయాలు చేపట్టడం నిబంధనలకు విరుద్ధమని చెప్పారు. దీనివల్ల ప్రభుత్వానికి కూడా చెడ్డపేరు వస్తుందన్నారు. ఎక్సైజ్ అధికారులు నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని.. అధిక ధరలకు విక్రయాలు చేపట్టే వారిపై చర్యలు తీసుకోవాలని పవన్ ఆదేశించారు.

## రోడ్డు నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ హామీ

### రోడ్డు ప్రమాదాలను నివారించేలా అవగాహన
### ప్రతిజ్ఞ వెబ్‌సైట్ ప్రారంభంలో మంత్రి పొన్నం ప్రభాకర్



రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ వెబ్‌సైట్‌ను సచివాలయంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ప్రారంభించారు. ఇది తెలంగాణలో బాధ్యతాయుతమైన రహదారి ప్రవర్తన సంస్కృతిని నిర్మించే దిశగా ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది. పౌరులు, తల్లిదండ్రులను రోడ్డు భద్రతకు స్పృహతో కట్టుబడి ఉండేలా ప్రోత్సహించడం, ప్రాణాలను రక్షించడం ఉమ్మడి బాధ్యత అని సురక్షితమైన అలవాట్లు ఇంట్లోనే ప్రారంభమై ప్రతి రహదారిపై కొనసాగుతాయని గుర్తించడం రవాణా శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు వినియోగదారులలో క్రమశిక్షణ, అవగాహన, బాధ్యతాయుతమైన ప్రవర్తనను ప్రోత్సహించే దార్శనికతను పునరుద్ఘాటించారు. పౌరులు ట్రాఫిక్ నియమాలను పాటించడానికి మరియు రోడ్డుపై ఉన్న ప్రతి జీవితాన్ని గౌరవించడానికి పౌర ప్రతిజ్ఞను తీసుకోవచ్చు, తల్లిదండ్రులు తల్లిదండ్రుల ప్రతిజ్ఞను ఉదాహరణగా తీసుకొని, పిల్లలలో సురక్షితమైన అలవాట్లను రూపొందించవచ్చు. 2లో..


## మేడారం జాతర విజయవంతం

### ఇదే స్ఫూర్తితో గోదావరి పుష్కరాల్లో పనిచేస్తాం
### ఎక్కడా అవాంఛనీయ ఘటనలు లేకుండా జాతర పూర్తి
### మీడియాతో ఇష్టాగోష్టిలో మంత్రి సీతక్క




ములుగు జిల్లాలో ఇటీవల నిర్వహించిన మేడారం జాతర విజయవంత మైందని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఇదే స్ఫూర్తితో గోదావరి పుష్కరాలను కూడా రేవంత్ ప్రభుత్వం విజయవంతం చేస్తుందని అన్నారు. మంగళవారం సెక్రటేరియట్‌లో విలేకర్లతో మంత్రి సీతక్క ఇష్టాగోష్టిగా మాట్లాడారు. జాతర పనులు, గుడి పనులు సజావుగా జరిగాయని సంతోషం వ్యక్తం చేశారు. కొంత మంది జాతరతోపాటు ఏర్పాట్లపై విష ప్రచారం చేశారంటూ మండిపడ్డారు. 2లో..

## మున్సిపల్ ఎన్నికలు.. టికెట్ల కేటాయింపుపై మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అసంతృప్తి



జగిత్యాల: మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ టికెట్ల కేటాయింపుపై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జగిత్యాల మున్సిపాలిటీలో టికెట్ల కేటాయింపుపై ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే సంజయ్ వర్గానికి ఎక్కువ టికెట్లు ఇచ్చారని మండిపడ్డారు. ఆయన వర్గానికి 30, తన వర్గానికి 20 టికెట్లు ఇచ్చారన్నారు. ఈ చర్యతో తన మెడ కోశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పార్టీ కార్యకర్తలు, నేతలు పెద్ద సంఖ్యలో జీవన్‌రెడ్డి నివాసానికి చేరుకుంటున్నారు.

## తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎంపికపై సుప్రీంకోర్టు స్పష్టత



దిల్లీ: తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎంపిక విషయంలో సుప్రీంకోర్టు స్పష్టత ఇచ్చింది. ఎమ్మెల్సీల ఎంపికకు అడ్డంకిగా తమ ఉత్తర్వులు లేవని తేల్చి చెప్పింది. 2లో..

## ఉచితాల కోసమే బడ్జెట్ అన్నట్లుగా తప్పుడు ప్రచారం: కిషన్‌రెడ్డి

హైదరాబాద్: ప్రజలు ఆశిస్తున్న సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్ ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల కోసం కాకుండా వికసిత్ భారత్-2047 కోసం పెట్టిన బడ్జెట్ ఇది అని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉచితాలు ప్రవేశ పెట్టడం కోసమే బడ్జెట్ అన్నట్లుగా రాజకీయ పార్టీలు ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీబీ జీ రామ్ జీ పథకాన్ని నిర్వీర్యం చేశారంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిందని మండిపడ్డారు. 2లో..



## కడియం శ్రీహరి అనర్హత పిటిషన్‌పై రేపు విచారణ

హైదరాబాద్: ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై దాఖలైన అనర్హత పిటిషన్‌పై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారణ చేపట్టనున్నారు. బుధవారం ఉదయం 11 గంటలకు విచారణ జరగనుంది. పిటిషనర్ కేపీ వివేకానందగౌడ్ వాదనలు స్పీకర్ నమోదు చేయనున్నారు.



# నిర్భయంగా చదువు.. నిశ్చయంగా గెలువు

మేకార్తి దిన పత్రిక సిద్దిపేట జిల్లా బ్యూరో ఇంచార్జి తాళ్ల రవీందర్ రెడ్డి (ప్రముఖ విద్యా వేత్త) ఫిబ్రవరి 4 బుధవారం

"సేకరణ"

మరి కొద్ది వారాల్లో మొదలయ్యే పబ్లిక్ పరీక్షలు 10 వ తరగతి మరియు ఇంటర్ పరీక్షలు రాయబోతున్న ఎంతోమంది విద్యార్థుల్లో ఆందోళనలు సహజం. పదో తరగతి ఎగ్జామ్స్‌కు సిద్ధమవుతున్న విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి, విజేతలుగా నిలవాలంటే ఇలా చేయాలి.. మరికొద్ది వారాల్లో ప్రారంభమయ్యే పరీక్షలకు లక్షల మంది విద్యార్థులు సిద్ధమవుతున్నారు. స్పష్టమైన ప్రణాళిక.. పక్కా వ్యూహం ఉంటే ఆ పరీక్షలను నిశ్చింతగా ఢీకొట్టొచ్చు. ఎవరికైనా రోజుకు 24 గంటలే ఉంటాయి. ఆ సమయాన్ని గరిష్ఠంగా... సమర్థంగా ఉపయోగించుకుంటే అద్భుతాలు సాధించొచ్చు.

**రెండంచెల వ్యూహం!**

- పరీక్షల్లో విజయం ప్రధానంగా రెండు అంశాలపై ఆధారపడి ఉంటుంది.
- సమయ ప్రణాళిక: అందుబాటులో ఉన్న సమయాన్ని ఎంత సమర్థంగా వాడుకుంటున్నారు?
- విషయ ప్రణాళిక: సిలబస్‌ను ఎక్కడ మొదలు పెట్టి... ఎక్కడ ముగించాలి అనే ప్రణాళిక మీకుందా?
- ఈ రెండిటికీ మీ వద్ద జవాబు ఉంటే మీ ప్రిపరేషన్ సరైన దిశలో ఉన్నట్టే.

**మొబైల్స్ ఒత్తిళ్లు మీకొద్దు!**

విద్యార్థులందరి చేతుల్లో మొబైల్స్ ఉంటున్నాయి. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటున్నారు. ప్రతి విషయాన్నీ అందులో పంచుకోవడం సర్వసాధారణమైంది. ఇవీ ఒకరకంగా ఒత్తిడికి కారణమని ఎన్నో నివేదికలు సూచిస్తున్నాయి. పదులు, వందల సంఖ్యలో ఉండే స్నేహితుల పోస్టులు ఎప్పటికప్పుడు వాల్‌పై ప్రత్యక్షమవుతుంటాయి. వాటిపై మొదలయ్యే చర్చలు, చాటింగ్‌లతో సమయమంతా వృథా అవుతుంది. తెలియని ఆత్రుతకు దారి తీస్తుంది. పరీక్షలు ముగిసే వరకూ వీటికి దూరంగా ఉండడం మంచిది.ఏ ఇద్దరూ ఒక విధంగా ఉండరు. ఆలోచించలేరు. ఒకరు ఒక పాఠాన్ని గంటలో పూర్తి చేయగలిగితే ఇంకొకరికి రెండు గంటలు, ఒక్కోసారి అంతకన్నా ఎక్కువ పట్టొచ్చు. ముందుగా నేర్చుకున్నవారు గొప్పకాదు. ఆలస్యంగా వచ్చినవారిది తక్కువ స్థాయీ కాదు. ఇతరులకు ముందుగా వచ్చేసిందని కంగారుపడొద్దు. పోల్చుకున్న ప్రతిసారీ ఒత్తిడీ పెరుగుతుంది.పరీక్షకు సంబంధించిన టాపిక్‌లు, వాటిలో ముఖ్యమైనవీ, వచ్చినవీ, రానివీ జాబితా రాసుకోవాలి. పూర్తి చేసిన వాటిని ఎప్పటికప్పుడు టిక్ చేసుకోవాలి. ఒక్కో అంశం పూర్తవుతుంటే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.

**భయమెందుకు..!**

పరీక్షలనగానే విద్యార్థులకు భయం సహజం. దాన్ని తొలగిస్తే మెదడు చురుగ్గా పని చేస్తుంది. అందరికీ మనకున్నంత సమయమే ఉంటుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. సిలబస్ పూర్తి చేసేందుకు ప్రణాళిక వేసుకోవాలి.మన బలాలను గుర్తించి ఉపయోగించుకోవాలి. కష్టంగా భావించే సబ్జెక్టుల్లో మార్కులు పెంచుకోవడం కంటే... ఇష్టమైన వాటిలో పెంచుకోవడం తేలిక.

**పంచుకోవాలి...**

ఆందోళన ఉన్నా చదవడంలో ఇబ్బందిగా అనిపించినా పక్కవారితో పంచుకోవాలి. తల్లిదండ్రులు, తోడబుట్టినవారు, స్నేహితులు, ఉపాధ్యాయులు.. ఇలా మిమ్మల్ని అర్థం చేసుకునేవారికి మనసులోని విషయాలను తెలియచేయాలి. వారి సూచనలు సాయపడతాయి. అలా పంచుకోవడం ఇబ్బంది అనిపిస్తే పేపర్‌పై రాయండి. అదీ మనసులోని ఆందోళనను తగ్గిస్తుంది. పిల్లలు ప్రణాళికాబద్ధంగా చదువుతుంటే తల్లిదండ్రులు వారిని ప్రశంసించాలి. వారి కష్టాన్ని తాము గుర్తిస్తున్నట్లు తెలియజేయాలి.

ప్రతి వారం పిల్లల పఠనం, వ్యూహాలు ఎంత ప్రభావవంతంగా ఉన్నాయో గుర్తించడానికి వారితో తరచూ చర్చించాలి. అవసరాన్నిబట్టి ప్రణాళికల్లో మార్పులు చేసుకోవాలి.

**విభజించి... చదవండి!**

రోజువారీ సమయంలో చదువుకు ఉపయోగపడే భాగాన్ని పెంచుకోవాలి. అలాగే చదవాల్సిన సిలబస్‌ను మూడు భాగాలుగా విభజించుకోవాలి.పూర్తిగా పట్టున్న భాగం: దీన్ని రివిజన్ చేస్తే చాలు.ఒక మాదిరి పట్టున్న భాగం: దీన్ని జాగ్రత్తగా చదివితే మొదటి విభాగంలోకి మారుతుంది.కొత్తగా చదవాల్సింది: మొదటి రెండు భాగాలూ మొత్తం సిలబస్‌లో ఎంత శాతం ఉన్నాయనే దాన్ని అనుసరించి దీనికెంత సమయం కేటాయించాలో నిర్ణయించుకోవాలి.

**సామర్థ్యాన్ని తెలుసుకోవాలి!**

'నాకు మంచి జ్ఞాపకశక్తి ఉంది. పరీక్షల సమయంలో దానిని చక్కగా సద్వినియోగం చేసుకుంటాను' అనే అభిప్రాయాన్ని మనసులో బలంగా ఏర్పరుచుకోవాలి.పాజిటివ్ దృక్పథంతో ఉంటే జ్ఞాపకశక్తీ ఇనుమడిస్తుంది. పిల్లల



ప్రయత్నాలపై తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు. అందరిలోనూ ఒకే అభిప్రాయం ఉండాలి. ఉదాహరణకు ప్రథమ శ్రేణి వస్తే చాలని విద్యార్థి అనుకుంటుంటే... మొదటి ర్యాంకు రావాలని తల్లిదండ్రులు కోరుకోవడం వల్ల ఉపయోగం లేదు. తెల్లవారుజామున లేచి చదివితేనే బాగా గుర్తుంటుందని తల్లిదండ్రులు భావిస్తుంటే... విద్యార్థి అందుకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే అది ఘర్షణకు దారి తీస్తుంది. లక్ష్యం ఒక్కటైనా దాన్ని చేరుకునే మార్గాలు చాలా ఉంటాయి. బలాలను సద్వినియోగం చేసుకునేలా.. బలహీనతలను కనిష్ఠం చేసేలా ప్రణాళిక ఉండాలి.

**నైట్ అవుట్లు చేస్తున్నారా?**

అదే పనిగా పుస్తకాల ముందే కూర్చోవద్దు. ఒకే అంశాన్ని మళ్లీమళ్లీ చదవాల్సి వస్తోందంటే మెదడు అలసిపోయిందని అర్థం. అలాంటప్పుడు 10-15 నిమిషాలు విరామం తీసుకుంటే తిరిగి ఉత్సాహంతో చదవగలుగుతారు. చదివిందీ బాగా ఒంటపడుతుంది.చాలామంది నైట్ అవుట్లు చేసేస్తారు. హడావుడిగా నాలుగు ముద్దలు తినడం, నిద్ర రాకుండా ఉండేందుకు కాఫీ, టీలు తాగడం వంటివి చేస్తుంటారు. కానీ మెదడు చురుగ్గా ఉండాలంటే తగినంత సమయం నిద్రకు కేటాయించాలి. కాసేపు వ్యాయామం చేయాలి. కుటుంబంతో గడపడం, చల్లగాలిలో నడవడం, కొంతసేపు సూర్యరశ్మిలో ఉండడం వంటివీ ఉత్సాహాన్నిస్తాయి. శీతల పానీయాలు, కాఫీ, టీ, జంక్‌ఫుడ్స్, కేకులు వంటివి తీసుకోవద్దు. ఇవి జీర్ణక్రియలో ఇబ్బందులు తెచ్చిపెడతాయి. పరీక్షల సమయంలో ఇది ఏమాత్రం మంచిది కాదు.

**తెల్లవారుజామున చదివితే...**

తెల్లవారుజామున మనసు ప్రశాంతంగా ఉంటుంది. ఆ సమయంలో చదివిన విషయాలను మెదడు వేగంగా ఆకళింపు చేసుకుంటుంది. అలాగని పొద్దున్నే చదివిన వారికే మంచి మార్కులు వస్తాయని కాదు. చదివింది ఎంత బుర్రకెక్కిందనేదే కీలకం. ఉదయం అల్పాహారం తీసుకున్న తర్వాత కూడా మెదడు సామర్థ్యం అత్యధిక స్థాయిలో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. పగలు 15-20 నిమిషాలు నిద్రపోవడం వల్ల రోజంతా ఉల్లాసంగా ఉంటుంది.

**మానసిక సంసిద్ధతే కీలకం**

చదువుకు సంబంధించిన ప్రధాన సాధనం మనస్సు. మానసిక సంసిద్ధత సరిగా ఉంటేనే బుద్ధినీ, నైపుణ్యా లనూ సద్వినియోగం చేసుకోవడం సాధ్యమవుతుంది. పిల్లలు చదువుకునేందుకు అనువైన వాతావరణాన్ని ఇంట్లో కల్పించాలి. పిల్లల ఆరోగ్యంపై దృష్టిపెట్టాలి.పిల్లలు మంచి మార్కులు పొందితే తల్లిదండ్రులకి సమాజం కి మంచి పేరు వస్తుంది విజయ సంకల్పం.

# 140 ఏండ్ల కాంగ్రెస్ పార్టీని రియల్ ఎస్టేట్ సంస్థగా భావిస్తున్న కొమ్మూరి

- సీనియర్ నాయకులకు కనీస గౌరవం ఇవ్వని కొమ్మూరి వైఖరిపై ధ్వజం
- ఆవగింజంత ఆత్మగౌరవం, చీమకాలంత రోషం ఉన్న ఏ కార్యకర్తయినా ప్రతాప్ రెడ్డి నాయకత్వంలో పనిచేయడు
- చేర్యాల మాజీ ఎంపీపీ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్




మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 04 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

140 ఏండ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీని నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి తన రియల్ ఎస్టేట్ సంస్థగా మార్చి ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నాడని చేర్యాల మాజీ ఎంపీపీ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ కొమ్మూరిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం చేర్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి గెలుపు కోసం తన శక్తిని యుక్తిని అనుభవాన్ని వృత్తిని సైతం దారబోసి ఆయన గెలుపు కోసం తీవ్రమైన కృషి చేశానని అన్నారు. అయినప్పటికీ కూడా దురదృష్టవశాత్తు ఓటమిని ఎదుర్కొన్నారు. ఆయన ఓటమిని జీర్ణించుకోలేక తీవ్ర మనస్థాపానికి గురైన విషయం ఆయనకు కూడా తెలుసన్నారు. గత రెండు సంవత్సరాల నుండి ఆయన నుండి మానసికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తన 40 సంవత్సరాల రాజకీయ జీవన ప్రస్థానంలో తాను ఎప్పుడు కూడా ఇంత నిర్జీవంగా, నిష్క్రియ, అచేతనంగా ఎన్నడూ లేనని అన్నారు. పది సంవత్సరాలపాటు స్వర్గీయ మాజీమంత్రి నిమ్మ రాజారెడ్డి, మండల శ్రీరాములు, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డితో సైతం కలిసి విభేదించి కూడా పనిచేశారని గుర్తు చేశారు. ఇన్నేళ్ల రాజకీయ ప్రస్థానంలో తాను ఎలాంటి అవమానాలకు గురి కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరిగినప్పటికీ ఆత్మ గౌరవాన్ని చంపుకొని పని చేయడానికి ప్రధాన కారణం ఏమిటంటే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో రావడం, ప్రతాప్ రెడ్డి నియోజకవర్గ ఇంచార్జి, డీసీసీ అధ్యక్షుడు కావడం ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని భావించి అంతకుమించి తప్పకుండా చేర్యాలను రెవెన్యూ డివిజన్ కోసం కృషి చేస్తాడని దృఢమైన నమ్మకంతోటే ఇంతకాలం వేచి చూశానని, అభివృద్ధిని ఆటుకెక్కించి, రెవెన్యూ డివిజన్ అంశాన్ని తుంగలో తొక్కి ఈ రెండేళ్ల పాలనలో చేర్యాల ప్రాంతానికి ప్రతాప్ రెడ్డి ద్వారా వీసమెత్తు పని కూడా జరగలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ తనకు ఇచ్చిన అధికారాన్ని అవకాశాలను ఓటెయ్యని ప్రజల మీద ఈ ప్రాంతం మీద కక్ష తీర్చుకుంటున్నాడు తప్ప అభివృద్ధి కోసం ఏమాత్రం ఆలోచన చేయడం లేదని విమర్శించారు. ఈ రెండేళ్ల నుండి గడ్డి గంగల పోతే ఏంది.. వడ్లు వాగులో పోతే ఏంది.. నన్ను ఓడించిన ప్రజలు, నన్ను గెలిపించలేని కాంగ్రెస్ పార్టీ ఎడబోతే నాకేంది అన్న చందంగా వ్యవహరిస్తున్నాడన్నారు. ఆవగింజంత ఆత్మగౌరవం, చీమ కాలంత రోషం ఉన్న ఏ కార్యకర్తల అయినా ఏ మనిషి అయినా చివరికి ఆయన ఇంట్లో పని చేసే పనిమనిషి అయినా పట్టుమని పది రోజులు కూడా ఉండలేరని, రాజకీయాలలో గెలుపు ఓటమి అత్యంత సహజమని, కానీ కేపీఆర్ కు ఓటమిని సమీక్షించే ధైర్యం కానీ రాజకీయ విజ్ఞత కూడా ఆయనలో మచ్చుకైన లేదని అన్నారు. గెలిస్తే ఆయన గొప్పతనం ఓడితే ప్రజల తెలివితక్కువ తనం అని భావించే మనస్తత్వం అయనదని అన్నారు. యావత్ తెలంగాణలో నాటి నుండి రెడ్డి సామాజిక వర్గానిదే రాజకీయ ఆధిపత్యం అని జనమెరిగిన సత్యం. ఒకసారి రెడ్డి సామాజిక వర్గం ఎన్నికల్లో ఓడిపోతే రెండవసారి రెట్టింపు పౌరుషంతో పదునైన ప్రణాళికతో ఎన్నికల బరిలో నిలబడి పద్యర్థులను మట్టి కనిపిస్తూ విజయభావుట ఎగురవేస్తారని అన్నారు. తెలంగాణలో రెడ్డి సామాజిక వర్గానికి అనువైన రాజకీయ పరిస్థితులు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఇలాంటి పరిస్థితులు ఏ సామాజిక వర్గానికైనా లేవని, అంతేకాకుండా ప్రతాప్ రెడ్డికి అర్థ బలం, హంగబలం పుష్కలంగా ఉన్నప్పటికీ కూడా వరుస ఓటములు జరుగుతున్నప్పటికీ కూడా ఎందుకు సమీక్ష చేసుకోలేకపోతున్నారో నియోజకవర్గ ప్రజలకు అంతుపట్టడం లేదని అన్నారు. పైపెచ్చు తన ఓటమికి ద్వితీయ శ్రేణి నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను చివరికి ప్రజలను సైతం భాద్యులని నిత్యం దూషిస్తూ అవమాన పరుస్తున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. తాను మట్టి బిడ్డను వృత్తి రీత్యా ఒక డాక్టర్ ను 40 సంవత్సరాల నుండి ప్రజలతో ప్రజా సమస్యలతో మమేకమై జీవనం సాగిస్తున్నాను. దానికి తోడు 2 పర్యాయాలు ఎంపీపీగా చేర్యాలకు ప్రాతినిధ్యం వహించిన వ్యక్తిగా రెండుసార్లు వరంగల్ ఎంపీగా పోటీ చేసిన వ్యక్తిగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నప్పటికీ జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో అన్ని సీట్లు కాకపోయినా కనీసం దళిత రిజర్వుడు సీట్లలోనైనా అభ్యర్థులు ఎవరు ఉండాలి అనే అంశాన్ని కూడా తమ దృష్టికి తీసుకురాకుండా కనీసం మర్యాద ఇవ్వకుండా అవమానపరిచాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీపీగా పని చేసిన కాలంలో రెండు సందర్భాల్లో సర్పంచ్ ఎన్నికల్లో స్వర్గీయ అవశర్ల ఆంజనేయులు, ఆముదాల జయప్రద ల పార్టీ తరఫున అభ్యర్థుల ఎంపిక సందర్భంలోనూ వారి గెలుపునూ నాదేనని ప్రధానమైన పాత్ర అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈయన పనిచేయడం కంటే ఈయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేయడం కంటే బండెడు రాళ్లు కట్టుకొని బావిలో దూకడం మేలని ఆవేదన వెలిబుచ్చారు. ఇంకా ఎంతో కాలం మౌనంగా ఉండలేనని, భజనపరుడిగా అంతకన్నా ఉండలేనని ఇంకా మౌనంగా ఉంటే ఈ ప్రాంతానికి మరింత నష్టం జరుగుతుందన్నటువంటి ఆలోచనతోనే ఈ మీడియా సమావేశం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని తన సొంత రియల్ ఎస్టేట్ సంస్థ, జేబు సంస్థలాగా మార్చాడని, తాను తలుచుకుంటే అందలం లేకుంటే పాతాళం అనే చందంగా వ్యవహరిస్తున్నాడని, తాను ఓడిపోయానని కక్ష తోటి పార్టీని, నియోజకవర్గంలో ఓట్లేసిన ప్రజలను కూడా నిర్లక్ష్యం చేస్తూ ఈ ప్రాంతానికి తీరని అన్యాయం చేస్తున్నాడని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తక్షణమే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఈ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి పెట్టి కాయకల్ప చికిత్స చేయకుంటే పార్టీ మనుగడకే కష్టమని తెలియజేశారు.

# డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దు

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 04 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం పట్టణంలో పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా ఆరుగురు వ్యక్తులను మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సిద్ధిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి ఆరుగురు వ్యక్తులకు 62,000/- జరిమానా విధించారు, డ్రైవింగ్ లైసెన్స్ లేని ఇద్దరికి ఒక్కొక్కరికి 5,000 చొప్పున మొత్తం 10,000/- జరిమాన విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారికి ప్రమాదం మరియు రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టో పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు నడిపినచో ఒక్కొక్కరికి 5000/- రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.



# అంగన్వాడి కేంద్రంలో సమావేశం.

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 4 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



రసులాబాద్ గ్రామంలో సర్పంచ్ పచ్చిమడ్ల అనూష స్వామి గౌడ్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రంలో తల్లుల కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగినది. సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడిలో పిల్లలందరూ ఆరోగ్యమైన పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని తెలియజేశారు. తల్లిలందరు ప్రతిరోజు అంగన్వాడీలో ఆహారాన్ని తీసుకోవాలి తెలియజేసారు. ఏ సమస్యలున్న గ్రామపంచాయతీకి తెలియజేస్తూ ఆ సమస్యలు పరిష్కరించే విధంగా పనిచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ ఉమాదేవి ఉప సర్పంచ్ సుదర్శన్ స్వామి గౌడ్ అంగన్వాడి టీచర్ భారతి వార్డు సభ్యులు మల్లేశం పరశురాములు విద్యార్థుల తల్లులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు.మేనిఫెస్టో.విడుదల.

మెకార్తి దినపత్రిక ఫిబ్రవరి 04 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.
సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో విడుదల.ప్రతి వార్డు సభ్యులు ఒక్కొక్క సభ్యుడు మేనిఫెస్టో విడుదల.వివరాల్లోకి 1. వార్డులో నూతన ఇండ్ల నిర్మాణా అనుమతుల్లో అధికారుల అవినీతిని నిర్మూలించడం.2 వార్డులో చనిపోయిన ప్రతి నిరుపేద కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం 3.పెళ్లి సమయంలో ఆడపడుచుకు పెళ్ళి కానుక 2000 రూపాయలు 4. ప్రతి ఇంటికి రెండు రూపాయలకు మంచినీటి సరఫరా,
5. వార్డులో ఒక బస్తీ దావధాన,6. వార్డులో విద్యావంతులు, యువకుల అభ్యున్నతికి గ్రంథాలయం ఏర్పాటు.7. మన వార్డు పరిధిలో ఉన్న రామసముద్రం కట్ట సుందరీకరణ మరియు కట్టపై ఉన్న ఓపెన్ జిమ్ము రిపేరు చేయించటం.8. ప్రతి రెండు రోజులకోసారి మంచినీటి సరఫరా డ్రైనేజీ వ్యవస్థ పర్యవేక్షించడం మిషన్ భగీరథ కనెక్షన్ ఉన్న ప్రతి ఇంటికి శాశ్వత నల్ల కులాయి ఏర్పాటు.9. వార్డులో అందరికీ బీడీ, ఆసరా, వృద్ధాప్య, వితంతు, చేనేత, వికలాంగ, పెన్షన్లు ఇప్పించడం.10. వార్డు అభివృద్ధి కొరకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు.11. వార్డులో ప్రతి చౌరస్తాలో ఎల్లడి లైట్ల ఏర్పాటు.12.ప్రభుత్వ ప్రత్యేక నిధులతో, మినీ ఫంక్షన్ హాల్ ఫంక్షన్ హాల్ నిర్మాణం.13. మన 16వ వార్డు పరిధిలో ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం, అయ్యప్ప స్వామి దేవాలయం.హనుమాన్ దేవాలయాల అభివృద్ధి కొరకు ప్రత్యేక కృషి



చేయడం.14. వార్డులో ప్రభుత్వ నిధులతో నూతన డ్రైనేజీ సిసి రోడ్ల నిర్మాణం.15. ప్రతి ఆరు మాసలకు ఒకసారి వార్డులో హెల్త్ క్యాంప్,16. ప్రతి ఆరు మాసల కొకసారి వార్డు సభ లెక్కలు /పారదర్శక పాలన,17. పచ్చదనం మరియు పరిశుభ్రత, 18. ఆర్.డి.ఓ కార్యాలయం ఏర్పాటుకు కృషి చేస్తా 19. నడి ఊరిలో ఉన్న పోలీస్ స్టేషన్ ను ప్రజలకు అనుకూల ప్రదేశానికి బదిలీ ఏర్పాటుకు కృషి చేస్తాను 20. ఊరు చివరన ఉన్న యం.ఆర్.ఓ ఆఫీసేను దుబ్బాక పట్టణానికి తీసుకు రావడానికి కృషి చేస్తాను.వార్డు సభ్యులు లిస్టు

# చేర్యాల పట్టణంలో సీపీఐ రాజీలేని పోరాటం.

**– 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రామగళ్ల నరేష్ ను గెలిపించండి.**
**– సిపిఐ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం.**


మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 04 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
చేర్యాల మున్సిపాలిటీలో నెలకొన్న ప్రజా సమస్యలపై సీపీఐ రాజీలేని పోరాటం నిర్వహిస్తామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ తెలిపారు. విద్యారంగ సమస్యలతో పాటు ప్రజా సమస్యలపై పోరాడుతున్న సీపీఐ 11వ వార్డు అభ్యర్థి రామగళ్ల



నరేష్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ బుధవారం సీపీఐ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేర్యాల పట్టణంలో నెలకొన్న అనేక సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని అన్నారు. విద్యార్థి నాయకుడిగా చదువుకున్న వ్యక్తిగా ప్రజా సమస్యల పట్ల అవగాహన ఉండి బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడే వ్యక్తి రామగళ్ల నరేష్ అని అన్నారు. సిపిఐ ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని అభ్యర్థి గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా కౌన్సిలర్ అభ్యర్థి రామగళ్ల నరేష్ మాట్లాడుతూ.. నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ స్థానిక వార్డుకు చెందిన తాను ప్రభుత్వంతో కొట్లాడి ప్రజలకు సంక్షేమ పథకాలు, లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు ఇప్పించేందుకు, నా వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ప్రజలు ఆదరించి ఆశీర్వదిస్తే సేవకుడిగా పని చేస్తానని అన్నారు. కంకి కొడవలి గుర్తుకే అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు నంగి కనకయ్య, పొన్నబోయిన మమత, సుంకోజు రజిత, ముస్త్యాల కనకబాబు, బండయ్య అశ్విని, నంగి సత్తయ్య, గజ్జల సురేందర్, గడ్డి పరమేష్, రాజు, యాదగిరి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# తృతీయ సంవత్సరం విద్యార్థులకు వెబినార్

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 4 గంభీరావుపేట మండల రిపోర్టర్
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల గంభీరావుపేటలో ఈరోజు కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ డాక్టర్ జె శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి విజయ లక్ష్మి అధ్యక్షతన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలపై వెబినార్ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వెబినార్ ను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు తరచుగా ఉద్యోగ పోర్టల్లను విజిట్ చేసి వారి ఉద్యోగ అర్హతల లతోపాటు, కమ్యూనికేషన్ స్కిల్స్, నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ఫైనల్ ఇయర్ విద్యార్థులందరు వారి అర్హతకు తగిన ఉద్యోగాన్ని సంపాదించుకుంటారని ఆశించారు.ఈ వెబినార్ కు విచ్చేసిన రిసోర్స్ పర్సన్ డాక్టర్ ఎస్.రమేష్ అసోసియేట్ ప్రొఫెసర్ అఫ్ కామర్స్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నేలకొండపల్లి మాట్లాడుతూ వివిధ కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు,




బ్యాంకింగ్,ఎల్ఐసి ఆర్ఆర్బి, యుపిఎస్, ఇస్రో, సిబిఐ, ఐబి, నాబార్డ్, డిఫెన్స్ రంగంలో, ఫుడ్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ రంగాలలో, సాఫ్ట్వేర్ రంగంలోనూ ఉద్యోగ అవకాశాలకు సంబంధించినటువంటి పోర్టల్ ల గురించి వివరణాత్మక విశ్లేషణను విద్యార్థులతో పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ ఆంజనేయులు, ధర్మపురి, డాక్టర్ ఆదివిష్ణు, వాణి, డాక్టర్ కె వి బిక్షమయ్య, మనోహర్, సుచరణ్, శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్, మహేష్, శంకర్, రవీందర్ జగన్నాథం, దీపిక, భార్గవి, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం!

**– పదో వార్డులో ఎన్నికల ప్రచారం : మహదేవుని శ్రీనివాస్**

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 04 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్ అన్నారు మున్సిపల్ ఎన్నికలలో భాగంగా చేర్యాల మున్సిపాలిటీలోని పదవ వార్డ్ కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తుమ్మలపల్లి లీల సంజీవులు కి మద్దతుగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. అనంతరం మహదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, అర్హులు అందరికీ కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం, పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యం వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. అలాగే పదవ వార్డులో మురుగు కాలువలు, రోడ్లు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి సమస్యను గుర్తించి జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్



కొమ్మూరి ప్రతాపరెడ్డి సహకారంతో కాల పరిమితిలో పూర్తిగా పరిష్కరిస్తామని ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లీల సంజీవులు ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. గెలిచిన వెంటనే వార్డును అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగంపల్లి శ్రీనివాస్, లింగంపల్లి కనకరాజు, బత్తిని నర్సింలు గౌడ్, సార్ల లింగం, బొచ్చు ఎల్లయ్య యాదవ్, ఏర్పుల రాజు, ఉప్పల వంశీ కృష్ణ,ఈగ కనకరాజు, గుండా మహేష్, ముత్యం కరుణాకర్, రుద్రారం సిద్ధులు, సత్యనారాయణ, నరసింహులు, మరియు పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులకు ఓటు వేయాలని కోరిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 4 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
జనగామ పట్టణ పరిధిలోని 24, 25, 26వ మున్సిపల్ వార్డుల్లో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) తరపున పోటీ చేస్తున్న మున్సిపల్ కౌన్సిలర్లకు ఓటు వేసి గెలిపించాలని పట్టణ ప్రజలను కోరారు.పట్టణ అభివృద్ధి లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి, పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మీ గెలుపు నిస్వార్థ ప్రజాసేవకి పట్టాభిషేకం

**– మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు మరాఠీ సంతోష్ మాదిగ**
**– మాదిగ జర్నలిస్టుల సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు కర్రోల్ల నవజీవన్ మాదిగ**

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 4 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



నూతనంగా ఎన్నికైన చుంచనకోట గ్రామ సర్పంచ్ గౌర్రె శ్రీనివాస్(సిపిఎం పార్టీ అభ్యర్థి) ని మాదిగ ఉద్యోగుల సమాఖ్య మరియు మాదిగ జర్నలిస్టుల సమాఖ్య తరపున జిల్లా అధ్యక్షులు మరాటి సంతోష్ జిల్లా ఉపాధ్యక్షులు కర్రోల్ల నవజీవన్ వారి స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిని శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ మీయొక్క నిస్వార్థ ప్రజాసేవను గుర్తించి ప్రజలు మిమ్మల్ని సర్పంచ్ గా గెలిపించడం చాలా అభినందనీయం అని కొనియాడారు. ఇదేవిధంగా ప్రజలకు సేవ చేస్తూ, గ్రామాన్ని అభివృద్ధిలోకి తెస్తూ ఇంకా పై స్థాయి పదవులను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు కర్రోళ్ల విజయ్ కుమార్, జిల్లా కోశాధికారి చదరపల్లి నరేష్, జిల్లా కార్యదర్శి జంగిటి కనకరాజు, పాల్గొన్నారు.

# జనగామ మండలంలో పెద్దపులి కలకలం

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 4 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
జనగామ మండల పరిధిలో పెద్దపులి సంచారం స్థానిక ప్రజలను భయాందోళనలకు గురిచేస్తోంది. గత రాత్రి ఆలేరు మండలం టంగుటూరు నుండి జనగామ మండలం పెంబర్తికి వెళ్లే మార్గంలో పులి సంచరించినట్లు స్థానికులు గుర్తించారు.



**పొలాల్లో పులి అడుగులు**

పెంబర్తి గ్రామానికి చెందిన ఇట్టబోయిన రమేష్ కు చెందిన పొలంలో పులి అడుగుజాడలు స్పష్టంగా కనిపించాయి. అలాగే ఇక్కిరి రాజు వ్యవసాయ బావి, నిమ్మల సుధాకర్ రెడ్డి తోటల వద్ద కూడా పులి సంచరించినట్లు గుర్తులు లభ్యమయ్యాయి.

**టీవీ ఫుటేజీలో గుర్తింపు**

జనగామ మండలం శామిర్పేట గ్రామంలోని కోమటిరెడ్డి సుశీలమ్మ వృద్ధాశ్రమం ఆవరణలో మంగళవారం రాత్రి 11:00 గంటల సమయంలో పులి తిరుగుతున్న దృశ్యాలు అక్కడ ఉన్న కెమెరాల్లో రికార్డయ్యాయి.పులి సంచార వార్తతో పెంబర్తి, శామిర్పేట మరియు చుట్టుపక్కల గ్రామస్తులు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయాల్లో పొలాలకు వెళ్లే రైతులు, ఒంటరిగా బయట తిరిగే వారు జాగ్రత్తగా ఉండాలని స్థానిక పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

మే కార్తి దినపత్రిక కరీంనగర్ జిల్లా తేదీ 4 ఫిబ్రవరి
ఈరోజు కరీంనగర్ కార్పొరేషన్ 44 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చాడగొండ కవిత - బుచ్చిరెడ్డి గారి ఆధ్వర్యంలో లో మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు, కరీంనగర్ ఇంచార్జ రాజేందర్ రావు, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, గ్రంథాలయం



చైర్మన్ సత్తు మల్లేశం, అభ్యర్థి నరేందర్ రెడ్డి గార్ల సమీక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన బీజేపీ సీనియర్ లీడర్ ముస్కుల వామన్ ప్రదీప్ రెడ్డి మరియు వారి సతీమణి మమత ఈ కార్యక్రమం లో అరె పల్లి మోహన్, ఆకారపు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గున్నారు ఈ సందర్భంగా కవితా బుచ్చి రెడ్డి గారు మాట్లాడుతూ వార్డులో అభివృద్ధి చేయడమే మా లక్ష్యం చిన్న సమస్య వచ్చిన ముందుండి నడుపుతాం వార్డులో సమస్యల పరిష్కారానికి రోజు వార్డులో అందుబాటులో ఉంటాం ప్రతి ఓటరు ఒక్కసారి ఆలోచన చేసి మాకు ఓటు వేసి గెలిపించగలరు .

# పారిశుద్ధ్య కార్మికురాలి నిజాయతీకి సూపర్ స్టార్ కానుక

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 4 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



లి తనకు దొరికిన బంగారాన్ని పోలీసులకు అప్పగించిన పారిశుద్ధ్య కార్మికురాలి నిజాయతీని సూపర్ స్టార్ రజనీకాంత్ మెచ్చుకోవడంతో పాటు బంగారు గొలుసును కానుకగా అందించారు. చెన్నై మహానగర పాలకసంస్థలో కార్మికురాలిగా పనిచేస్తున్న పద్మ (50) ఇటీవల తనకు రోడ్డుపై దొరికిన 45 తులాల బంగారాన్ని పోలీసులకు అప్పగించి పలువురు మన్ననలు అందుకున్నారు. తాజాగా ఆమెను అగ్ర కథానాయకుడు రజనీకాంత్ సన్మానించారు..

# సీఎం కప్పు 2026 క్రీడలను సందర్శించిన అధికారులు

మే కార్తీ దినపత్రిక ఫిబ్రవరి 04 సిరిసిల్ల మండలం
జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ మినీ స్టేడియం లో జరుగుతున్న సీఎం 2026 క్రీడలను జిల్లా అధికారులుసందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన ఈ సీఎం కప్పు లోభాగంగా యువత క్రీడలో రాణించాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధికారులు ఆర్డిఓ సిహెచ్ వెంకటేశ్వర్లు, ఎమ్మార్వో సురభి మహేష్ కుమార్, ఎం ఈ ఓ దూస రఘుపతి మరియు జిల్లాలోని పీఈటీలు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఆధునీకరించిన ఐ&పిఆర్ వెబ్‌సైట్ ప్రారంభం

- 'అక్రిడిటేషన్ 2026'కు డిజిటల్ దిశగా అడుగు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం



మేకార్తి దినపత్రిక
రాష్ట్ర సమాచార--పౌరసంబంధాల శాఖ ఆధునీకరించిన వెబ్‌సైట్‌ను రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, ఐడపిఆర్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం సచివాలయంలో తన ఛాంబర్‌లో ప్రారంభించారు. 'అక్రిడిటేషన్--2026' ప్రక్రియను సులభతరం చేయడంతో పాటు శాఖ సేవలను డిజిటల్ వేదికపై వేగవంతంగా అందించడమే ఈ వెబ్‌సైట్ లక్ష్యమని తెలిపారు. తెలంగాణ ప్రజలు ఆశించిన మార్పును కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలోనే స్పష్టంగా చూపించిందని మంత్రి అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం తమ ప్రభుత్వ ప్రధాన బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారం చేపట్టే సమయానికి ముఖ్యంగా ఆర్థిక రంగంలో తీవ్ర సంక్షోభం నెలకొందని, అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఒక్కో మెట్టు ఎక్కుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి--సంక్షేమ మార్గంలో నడిపించామని చెప్పారు. వ్యవసాయం, విద్య, వైద్యం, గృహ నిర్మాణం, రేషన్ కార్డులు, ఉపాధి కల్పన వంటి అన్ని రంగాల్లో చేపట్టిన సంస్కరణలు తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలబెడుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమాలు ప్రజల్లోకి చేరేలా చేయడంలో సమాచార శాఖ కీలక పాత్ర పోషించాలని అధికారులకు సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించి ప్రభుత్వ పథకాలు వేగంగా ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిజిటల్ సేవల ద్వారా పారదర్శకత పెంపుతో పాటు 'అక్రిడిటేషన్ 2026' ప్రక్రియ కూడా మరింత సులభమవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ఆరు గ్యారంటీల అమలు, సంక్షేమ పథకాల విస్తరణ, ఆర్థిక వృద్ధిలో తెలంగాణ అగ్రస్థానం సాధించడం వంటి విజయాలు సాధించిందన్నారు. 'తెలంగాణ రైజింగ్--2047' విజన్‌తో రాష్ట్రాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐడపిఆర్ కమిషనర్ సిహెచ్ ప్రియాంక, ముఖ్యమంత్రి సీపీఆర్‌వో జి. మల్సూర్, అడిషనల్ డైరెక్టర్ డీఎస్ జగన్, జాయింట్ డైరెక్టర్ రమణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ మండలం తూర్కపల్లి మాజీ సర్పంచ్ ఈశ్వరప్ప అంత్యక్రియలలో పాల్గొనీ పాడే మోసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి .

మేకార్తి దినపత్రిక
నారాయణఖేడ్ మండలం తూర్కపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకుడు మాజీ సర్పంచ్ ఈశ్వరప్ప గారు హార్ట్ఎటాక్ తో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యాన్ని చెప్పిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి గారు వారి వెంట గ్రామ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి. మాజీ ఎంపిటిసి లు దత్తు గౌడ్.దామన్న . గ్రామ నాయకులు నియోజకవర్గం నాయకులు నేతలు బంధువులు తదితరులు పాల్గొన్నారు .



# యూరియా కోసం క్యూ లైన్లకు చెక్

- 'ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్'తో పారదర్శక పంపిణీ
- వరంగల్ జిల్లా రైతులకు నేటి నుంచి అమలు

మేకార్తి దినపత్రిక
యాసంగి సాగు కాలంలో రైతులు ఎరువుల కోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్' వరంగల్ జిల్లా రైతులకు నేటి నుంచి అందుబాటులోకి వచ్చింది. ఇకపై రైతులు యాప్ ద్వారానే యూరియా బుకింగ్ చేసుకుని ఎరువులు పొందాలని జిల్లా వ్యవసాయ అధికారి (డిఎఓ) కె. అనురాధ స్పష్టం చేశారు. ఎరువుల కొరత, క్యూ లైన్లు, గందరగోళ పరిస్థితులను నివారించేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుందని, పంపిణీ వ్యవస్థలో పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. రైతులు ముందస్తుగా బుకింగ్ చేసుకోవడం వల్ల సమయం ఆదా కావడంతో పాటు అవసరమైన ఎరువులు నిర్దిష్ట సమయంలో పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. రైతులు గూగుల్ ప్లే స్టోర్ నుంచి యాప్ డౌన్‌లోడ్ చేసి, మొబైల్ నంబర్-ఓటీపీ ద్వారా లాగిన్ కావాలి. పట్టాదారు పాస్‌బుక్ లేదా ఆధార్ ఆధారంగా నమోదు చేసుకుని, జిల్లా--మండలం ఎంపిక చేసి సమీప సొసైటీలు, డీలర్ల వద్ద ఉన్న యూరియా నిల్వలను తెలుసుకోవచ్చు. సాగు విస్తీర్ణం, పంట అవసరాన్ని బట్టి బస్తాల సంఖ్యను ఎంపిక చేసి స్లాట్ బుక్ చేసుకోవాలి. బుకింగ్ చేసిన 24 గంటల లోపు ఎరువులు తీసుకోకపోతే బుకింగ్ రద్దవుతుందని అధికారులు హెచ్చరించారు. భూమి విస్తీర్ణాన్ని బట్టి 15 రోజుల వ్యవధిలో విడతల వారీగా యూరియా పొందే సౌకర్యం కూడా ఉంది. స్మార్ట్‌ఫోన్ లేని రైతులు గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులు (ఎఈఓలు) లేదా డీలర్ల వద్ద వాలంటీర్ల సహాయంతో బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. కౌలు రైతులు కూడా ఆధార్ ఆధారంగా ఈ సేవలను వినియోగించుకోవచ్చన్నారు. జిల్లాలోని ఎరువుల డీలర్లు యాప్ బుకింగ్ లేకుండా నేరుగా విక్రయాలు చేయరాదని, స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని డిఎఓ ఆదేశించారు. ఈ సందర్భంగా ఊకల్ సొసైటీ వద్ద రైతులతో మాట్లాడిన అనురాధ, యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. యాప్ ద్వారా ఎరువులు సులభంగా అందుతున్నాయని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి. హరి ప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారి శివలీల, ఊకల్ ఎఫ్ఎస్‌సీఎస్ సీఈఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మెదక్ సినిమా షూటింగ్.. హీరోయిన్ సందడి

మేకార్తి దినపత్రిక



మెదక్ పట్టణంలో సోమవారం సినిమా షూటింగ్ జరిగింది. హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ షూటింగ్లో సందడి చేశారు. మెదక్ న్యూ మార్కెట్లోని శివాలయం వద్ద , చర్చ్ గేటు ముందు, హోటళ్ల వద్ద సినిమా సన్నివేశాలను చిత్రీకరించారు. మెయిన్ రోడ్డుపై ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. అనుపమ పరమేశ్వరన్ను చూడటానికి యువకులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు

## 35 వార్డ్ బీజేపీ ఇన్చార్జి బిఆర్ఎస్ చేరిన తుమ్మల రాకేష్..

మేకార్తి దినపత్రిక
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బీజేపీ 35వ వార్డులో తుమ్మల రాకేష్ ఇంచార్జ్ ఉండి, ఇప్పుడు తన పదవికి రాజీనామా చేసి, బిఆర్ఎస్ పార్టీలో సోమవారం 50 మంది కార్యకర్తల తో కలిసి చేరడం అనేది ఒక పెద్ద రాజకీయ మార్పును సూచిస్తోంది. ఈ పరిణామం స్థానిక రాజకీయాల్లో కొత్త దశను తెస్తుందని అనిపిస్తోంది, అలాగే ఈ మార్పు స్థానిక ప్రజలపై, పార్టీ వ్యవహారాలపై కూడా ప్రభావం చూపించవచ్చు. ఇలాంటి రాజకీయ పరిణామాలను దగ్గరగా చూడటం చాలా ఆసక్తికరంగా ఉంటుందనీ 35 వార్డు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.



## తాటికాయల నరసమ్మ జ్ఞాపకార్థంగా గోపాల మిత్రుడు ఉపేందర్ తో రావి మొక్కను నాటించిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య

మేకార్తి దినపత్రిక
వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం గుంటూరుపల్లి తురకల సోమవారం గ్రామంలో గోపాలమిత్ర తాటికాయల ఉపేందర్ తల్లి కీర్తిశేషులు తాటికాయల నరసమ్మ జ్ఞాపకార్థంగా దశదిశ ఖర్మ కార్యక్రమంలో భాగంగా నెక్కొండ మండలం వాస్తవ్యులు ప్రముఖ వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య గోపాల మిత్రుడు తాటికాయల ఉపేందర్ తో రావి మొక్కను నాటించడం జరిగింది. ఈ సందర్భంగా వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య మాట్లాడుతూ మీ అమ్మ జ్ఞాపకార్థంగా నాటిన ఈ రావి మొక్కకు నీళ్లు పోసి చెట్టును పెంచడం వల్ల అందరికీ మంచి వాతావరణం అందిస్తుందనీ అన్నారు.అన్నదమ్ములు అక్క చెల్లెలు తోబుట్టులు కలిసిమెలిసి నిండు నూరేళ్లు కలిగి జీవించాలని భగవంతుని వేడుకొని నరసమ్మ ఫోటోకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాజీ సర్పంచ్ ఎస్.కె మహమ్మద్ అలీ అన్నారం వార్డు నెంబర్ కొండేటి రామచందర్ తాటికాయల యాకయ్య తాటికాయల దర్గయ్య తాటికాయల వెంకన్న డాక్టర్ రామకృష్ణ డాక్టర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## నూతన సర్పంచులకు సన్మానం చేసిన దివ్యాంగులు

- గ్రామాభివృద్ధికి పాటుపడాలని సూచన

మేకార్తి దినపత్రిక
అమ్రాబాద్ మండలంలోని నూతనంగా ఎన్నిక కాబడినటువంటి గౌరవ సర్పంచులు మన్ననూరు గ్రామం మంజుల రాజారామ్ గారిని అదేవిధంగా అమ్రాబాద్ గ్రామ సర్పంచ్ గారు చిగుర్ల కోటయ్య గారిని అమ్రాబాద్ మండలానికి చెందినటువంటి దివ్యాంగులు సన్మానం చేయడం జరిగింది. నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచులు గ్రామాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. అలాగే దివ్యాంగులకు అన్నివేళలా వారి సహకారం కావాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కో ఆప్షన్ సభ్యులు రహీం గారు, వికలాంగుల సంఘం జేఏసీ నాయకులు రామ్మోహన్ గారు, గ్రామ అధ్యక్షులు సంతోష్,తిరుపతి, మండల గౌరవ అధ్యక్షులు జోగారం గారు, అంజలి, రవికుమార్, ప్రసాద్, సత్యనారాయణ, ఇస్మాయిల్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ..

మేకార్తి దినపత్రిక



కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం లోని సంగోజివాడి గ్రామంలో గౌరవ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల తో గ్రామానికి చెందిన గైని రాజమణి, రుఖుంబాయ్ లబ్ధిదారులకు 37,000/- సీఎంఆర్ఎఫ్ చెక్కులను నియోజకవర్గ యస్ సి సెల్ అధ్యక్షుడు గైని శివాజీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో , గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగం, మైముద్ ,లక్ష్మణరావు,బాలరాజు, రవి,రఫీ, ఫారూక్, సుదర్శన్, నర్సింలు, బాలనర్సు, శేఖర్, ప్రకాశ్ , కరామత్ ,రాజు తదితరులు పాల్గొన్నారు..

## ఎలుకుర్తి హవేలీలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా

మేకార్తి దినపత్రిక
గీసుకొండ మండలంలోని ఎలుకుర్తి హవేలీ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలు ఐదు రోజులుగా అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నేడు కెనాల్ వద్ద స్వయంభువుగా వెలిసిన నరసింహులు గుట్ట వద్ద ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి వందలాది మందికి ప్రసాదాలు అందించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలతో ఊరు--వాడా శోభాయాత్ర నిర్వహించగా గ్రామం మొత్తం భక్తి శ్రద్ధలతో మురిసిపోయింది. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విగ్రహం ముందు నీళ్లు పోసి మొక్కులు తీర్చుకున్నారు. కోలాట బృందాల ఆటోపాటలతో గ్రామం ఉత్సవ శోభ సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో వంశపారపర్య అర్చకులు తిరుమల పురుషోత్తమ చారి, ఉప అర్చకులు సతీష్ చారి, రాజు చారి, దేవస్థాన కమిటీ అధ్యక్షులు బొమ్మినేని నారాయణరెడ్డి, దాతలు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఉత్సవాలు భక్తుల సందడి మధ్య విజయవంతంగా కొనసాగుతున్నాయి.



## కరాటేలో గోల్డ్ మెడల్స్ సాధిస్తున్న బొర్రా సాత్విక, సుశాంత్

మేకార్తి దినపత్రిక



నాగుపల్లి గ్రామవాసి ఖమ్మం అసిస్టెంట్ లైన్మెన్ గా పనిచేస్తున్న బొర్రా ప్రసాద్, మహాలక్ష్మి దంపతులకు 12 సంవత్సరాల వయస్సు గల బొర్రా సాత్విక అనే ఆరోవ తరగతి చదువుతున్న కుమార్తె, 10 సంవత్సరాలు వయస్సు గల బొర్రా సుశాంత్ అనే ఐదోవ తరగతి చదువుతున్న కుమారుడు కలరు. వీరు ఇరువురు ఖమ్మం బిబిఎం హై స్కూల్ లో చదువుతూ అతి చిన్న వయస్సులోనే కరాటేలో ఉత్తమ ప్రతిభ చూపుతున్నారు. ఫిబ్రవరి 1వ తేదీన వరంగల్ లో పోచమ్మ గుడి వద్ద ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్ షిప్ లో ఇద్దరు పిల్లలు బాలుర, బాలికల విభాగాలలో గోల్డ్ మెడల్ లు సాధించారు. జనవరి 4వ తేదీ ఖమ్మంలో న్యూ విజన్ స్కూల్ లో నిర్వహించిన సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్ లో ఇద్దరూ గోల్డ్ మెడల్ లు సాధించారు. 2025వ సం. ఫిబ్రవరి 02వ తేదీన ఖమ్మం వర్తక సంఘం భవనంలో, ఆగష్టు 03 వ తేదీ ఎం.బి గార్డెన్ లో నిర్వహించిన పోటీలలో కూడా గోల్డ్ మెడల్ లు, ట్రోఫీ లు, సర్టిఫికెట్ లు పొందిన అక్క, తమ్ముడు లకు కరాటే పోటీలలో విజయం సాధిస్తున్న తీరుకు పాఠశాల యాజమాన్యం కాంతారావు, కరాటే కోచింగ్ సి.హెచ్ రమేష్, నాగుపల్లి గ్రామ సర్పంచ్ శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు కందిమళ్ళ లక్ష్మీనారాయణ, సర్వేశ్వరరావు, దేశిరెడ్డి శ్రీనివాసరెడ్డి సాత్విక, సుశాంత్ లకు ప్రశంసలు తెలిపారు.

## లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా 12న సార్వత్రిక సమ్మెకు సిఐటీయు పిలుపు

మేకార్తి దినపత్రిక




లేబర్ కోడ్‌లతో కార్మికుల హక్కులు దెబ్బతింటున్నాయని, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు కాజీపేట మండల కన్వీనర్ కారు ఉపేందర్ పిలుపునిచ్చారు. కేంద్రం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకురావడం వల్ల సమ్మె హక్కు, కనీస వేతన హక్కు, సంఘాల స్వేచ్ఛలు దెబ్బతింటాయని విమర్శించారు. ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించడం పేదలపై భారమని అన్నారు. సమ్మెలో కార్మికులు, రైతులు, కూలీలు భారీగా పాల్గొనాలని కోరారు.

# బల్దియా ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీదే విజయం.

**: మెదక్ మాజీ ఎమ్మెల్యే, సంగారెడ్డి జిల్లా మున్సిపల్ ఎన్నికల సమన్వయకర్త పట్లోళ్ల, శశిధర్ రెడ్డి.**



మేకార్తి దినపత్రిక
ఈనెల 11 న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో బీఆర్ఎస్ జండా ఎగరడం తథ్యం అని మెదక్ మాజీ ఎమ్మెల్యే, సంగారెడ్డి జిల్లా మున్సిపల్ ఎన్నికల సమన్వయకర్త పట్లోళ్ల శశిధర్ రెడ్డి అన్నారు. సోమవారం ఇస్నాపూర్ లో మున్సిపల్ ఎన్నికల సమీక్ష సమావేశంలో గడీల శ్రీకాంత్ గౌడ్ తో కలిసి ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలోనీ 11 మున్సిపాలిటీలలో అభ్యర్థుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరిపినట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా రెబల్స్ బెడద లేకుండా సమన్వయం జరిపినట్లు ఆయన తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి గడువు చాలా తక్కువగా ఉన్నందువల్లా బీఆర్ఎస్ అభ్యర్థులు సమయం వృధా కాకుండా ప్రచారం నిర్వహించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రెండు సంవత్సరాల్లో విఫలమైన సందర్భాన్ని ప్రతి ఓటరుకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని సూచించారు. అంతేకాకుండా ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఏమయ్యాయి.? అంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎక్కడికక్కడ ఎండగట్టాలని సూచించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తే బీఆర్ఎస్ మున్సిపల్ వార్డు అభ్యర్థులు గెలవడం తథ్యం అని అన్నారు. ప్రచారం నిర్వహించుకోవడానికి కేవలం ఆరు రోజులే ఉన్నందున ప్రతి ఓటర్ ను కలిసి ప్రచారం నిర్వహించాలని పేర్కొన్నారు. ఈనెల 16న అన్ని మున్సిపాలిటీలలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఈ సందర్భంగా పట్లోళ్ల శశిధర్ రెడ్డి తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ఘనపూర్ మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, బిఆర్ఎస్వీ నాయకులు మేరాజ్ ఖాన్, నాయకులు దుర్గయ్య,జోగు ధన్ రాజ్ ,రాము,లక్ష్మి కాంత్ రెడ్డి,దుర్గాసాయి,తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర దొంగల గ్యాంగ్ అరెస్టు వరుస దొంగతనాల కేసులు చేదింపు..

**- ఒడిశా వ్యాప్తంగా దొంగతనాలు వివరాలు వెల్లడించిన ఎస్పీ రాజేష్ చంద్ర**



మేకార్తి దినపత్రిక
కామారెడ్డి జిల్లాలో అంతర్ రాష్ట్ర దొంగల గ్యాంగ్ ను సోమవారం అరెస్ట్ చేశారు. వరుస దొంగతనాల కేసులు ఛేదించారు. తెలంగాణ ఒడిశా వ్యాప్తంగా దొంగతనాలు. చేస్తున్నారని,జిల్లా ఎస్పి యం రాజేష్ చంద్ర వెల్లడించారు. కామారెడ్డి జిల్లా పరిధిలో వరుసగా జరుగుతున్న దొంగతనాల కేసులను సమర్థవంతంగా ఛేదిస్తూ, అంతర్ జిల్లా దొంగల గ్యాంగ్‌కు చెందిన నిందితులను కామారెడ్డి పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది.కామారెడ్డి అశోక్ నగర్ కాలనీలో గత నెల తేదీ 02న జరిగిన దొంగతనానికి సంబంధించి బాధితుడు మాలోత్ బాలు తండ్రి గోప్యగారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టగా, ఈ కేసులో ఒక నిందితుడు అయిన చిల్లకూరి కృష్ణారెడ్డి అలియాస్ చండి కృష్ణ ను గత నెల 09 న అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందని.ఈ కేసులో తప్పించుకొని తిరుగుతున్న ఇతర నిందితులను సోమవారం సిరిసిల్ల బైపాస్ వద్ద వాహనాల తనిఖీ సందర్భంగా అనుమానాస్పదంగా కనిపించడంతో పట్టుకొని విచారించగా, వారు తమ నేరాలను ఒప్పుకున్నారు.పట్టుబడిన నిందితులు మూడవత్ అంజియా మరియు సత్యనారాయణ కలిసి, చిల్లకూరి కృష్ణారెడ్డి అలియాస్ చండి కృష్ణ మరియు గొడుగు ప్రభు నర్సాపూర్ అనే వ్యక్తులతో కలిసి తెలంగాణ మరియు ఒడిశా రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల్లో రాత్రి, పగలు సమయాలలో తాళాలు వేసిన ఇళ్ళు, షాపుల షెటర్లను ఇనుప రాడ్లతో పగలగొట్టి దొంగతనాలు చేసినట్లు వెల్లడైంది.దొంగతనాల కోసం ఒక గ్లామర్ బైక్‌ను దొంగతనాలు చేశారని అన్నారు.

# బల్మూరు మండలంలో మీనాక్షి నటరాజన్ పర్యటన

**- ఘనంగా స్వాగతం పలికిన ఆదివాసులు**

మేకార్తి దినపత్రిక
నాగర్ కర్నూల్ జిల్లా బల్మూరు మండలం చెంచుగూడెంలో ఏఐసిసి జనరల్ సెక్రటరీ మీనాక్షి నటరాజన్ కి ఆదివాసులు పూలతో మరియు కోలాటాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏఐసీసీ జనరల్ సెక్రటరీ మీనాక్షి నటరాజన్ మీడియాతో మాట్లాడింది. 20 సంవత్సరాల క్రితం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టారని ఆ క్రమంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా డబ్బులు వచ్చాయని ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం ఆ పథకాన్ని పేరు మార్చి తీసివేయాలని కుట్రపూరితమైన రాజకీయం చేస్తుందని ఆమె తెలిపారు. దీనికోసం గ్రామ గ్రామాల నుండి తీర్మానాలు చేసి మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వినతిపత్రాలు అందించాలని ఆమె పిలుపునిచ్చారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే చిక్కుడు



వంశీకృష్ణ మాట్లాడుతూ మహాత్మా జాతీయ ఉపాధి హామీ పథకం కాలరాసేందుకు ప్రధానమంత్రి మోడీ మరియు అమీషా చూస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయడానికి అందరూ సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ జనరల్ సెక్రటరీ మీనాక్షి నటరాజన్ తో పాటు స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, బల్మూర్ మండల అధ్యక్షులు మాల్ రెడ్డి వెంకట్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరిపాలన చేతకాక, అక్రమ కేసులు కబర్దార్ రేవంత్ రెడ్డి ప్రజలు అన్ని గమనిస్తున్నారు తగిన గుణపాఠం చెప్తారు...

**- మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మరియు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మంజు జైపాల్ రెడ్డి**



మేకార్తి దినపత్రిక
బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిపై కాంగ్రెస్ సర్కార్ రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్త నిరసనలకు బీఆర్ఎస్ పిలుపు మేరకు నారాయణఖేడ్ పట్టణంలోని రాజీవ్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించి నిరసన తెలిపిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి మరియు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి మరియు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ... కేసీఆర్ ని ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండంలా మారుతుందని పాలన చేతగాక, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక, ప్రజల దృష్టి మళ్లించడానికి కేసీఆర్ పై రాజకీయ వేధింపులకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.కేసీఆర్ గారి జోలికి వస్తే రేవంత్ రెడ్డిని, ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొందపెట్టడానికి తెలంగాణ సమాజం సిద్ధంగా ఉన్నది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మున్సిపాలిటీ నాయకులు, నాయకులు, బిఆర్ఎస్వి నాయకులు, యువత, సోషల్ మీడియా వారియర్స్, కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

# ఉపాధి హామీ మార్పుపై వ్యతిరేకిస్తూ తీర్మానం

**- కేంద్ర ప్రభుత్వం తీరుకు వ్యతిరేకంగా లడాయి మొదలు**

మేకార్తి దినపత్రిక
కేంద్ర ప్రభుత్వం ప్రధాని మోడీ ఉపాధి హామీ పథకాన్ని మార్పు చేసి గ్రామీణ ప్రాంతంలో ఉన్న కూలీల హక్కులను అరిస్తే చూస్తూ ఊరుకోమని, అందుకు ప్రజల నుంచి పోరాటం మొదలవుతుందని ఆ పోరాటం అచ్చంపేట నియోజకవర్గంలోని గుడ్డ తండా గ్రామపంచాయతీ ఉపాధి హామీ పేరుపై వ్యతిరేకిస్తూ తీర్మానం చేశారు. ఏఐసీసీ నేత సోనియా గాంధీ నేతృత్వంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అమలుచేసి కనీసం వంద రోజులు పనితో పాటు 200 కూలి డబ్బులు అందేలా పథకాన్ని చట్టం చేసి అమలు చేస్తే ఆ పథకాన్ని కాలరాసే విధంగా ప్రస్తుతం మోడీ ప్రభుత్వం పేరు మార్చి హక్కులు భరించే విధంగా చట్టాన్ని మార్చే కుట్రలు చేస్తే ఊరుకోమని అన్నారు. ఆనాడు పోరాటం చేసిన చాకలి ఐలమ్మ స్ఫూర్తితో బుడ్డ తండ గ్రామం నుండి కేంద్ర ప్రభుత్వం తీరుకు వ్యతిరేకంగా నడుముకు కొంగు చుట్టి పోరాటాన్ని మొదలు పెడతామని అన్నారు. విబి గ్రామ్ బి హటావో ఉపాధి హామీ బచావో అనే నినాదాలు చేశారు. ఎసిసి జనరల్ సెక్రటరీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ,ఎమ్మెల్సీ శంకర్ నాయక్ సమక్షంలో గ్రామస్తులు తీర్మానం చేసిన పత్రాన్ని ప్రధాని మోడీతో పాటు రాష్ట్రపతికి పంపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి సంధ్యారెడ్డి, అమరేందర్ రెడ్డి, మహిళా



నాయకురాలు శారదమ్మ, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, సర్పంచి నరసింహులు, రవీందర్, తదితరులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

# తన ప్రమేయం లేకుండా జరిగిందంటున్న వార్డెన్

**- ఎన్నిసార్లు చెప్పినా తీరు మార్చుకోవడం లేదని ఆవేదన**

మేకార్తి దినపత్రిక
నాగర్ కర్నూల్ జిల్లా పదరా మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహంలో సమయపాలన లేని సిబ్బందిని తొలగించాలని పై అధికారి అయిన డిటిడిఓకు తెలుపగా ఆయన ఆ వసతి గృహాన్ని



ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదే తరుణంలో వార్డెన్ కి ఫోన్ చేసి మీడియా వివరణ కోరగా తన ప్రమేయం లేకుండా జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎన్నిసార్లు చెప్పినా తమ తీరును మార్చుకోవడం లేదని తెలిపారు. ఏఎన్ఎం కి విద్యార్థులు అనారోగ్యానికి గురి అవుతారని ఉదయం నుండి సాయంత్రం వరకు వచ్చి వారు బాగోగులు చూసుకోవాలని చెప్పినా కూడా నిమ్మకు నీరొచ్చినట్లుగా తమ వ్యవహార శైలిని మార్చుకోవడం లేదని వార్డెన్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తను నామమాత్ర వార్డెన్ (ఇంచార్జ్) గానే ఇక్కడ పనిచేస్తున్నానని బాధ్యత అంతా సిబ్బందికి అప్పగించానని తెలిపారు. నా పొరపాటు ఉంటే నాపై చర్యలు తీసుకోవచ్చని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు.

# స్పీకర్‌పై బండి సంజయ్ ఫైర్ పదవికి మచ్చ తెస్తారా?

మేకార్తి దినపత్రిక, ఫిబ్రవరి 04 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజకీయ వ్యభిచారి కాంగ్రెస్ అంటూ ఘాటు విమర్శలు గుప్పించారు సిరిసిల్ల



ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ లపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్.భారీ ఎత్తున తరలివచ్చిన జనం... కార్యకర్తల జోష్ గాంధీభవన్ లోనే ఫిరాయింపు ఎమ్మెల్యేల సంసారం..జిల్లా కాంగ్రెస్ ఆఫీసుల్లో మీటింగులు... వాళ్లే బి.ఫాంలు పంచుతున్నరు .స్పీకర్ అయినా మీ కళ్లకు కన్పించడం లేదా? స్పీకర్ పదవికి మచ్చ తేవడం న్యాయమేనా?.ప్రజలారా...ఓట్ల కోసం వచ్చే ఫిరాయింపు ఎమ్మెల్యేలను నిలదీయండి.వాళ్లు ఏ పార్టీలో ఉన్నారు...ఎందుకు ఓటేయాలని అడగండి మాకు భయపడి కేటీఆర్ సిరిసిల్లలోనే అడ్డాపెట్టి ఓటుకు రూ.10 వేలు ఇస్తున్నారట.కేటీఆర్...నా జోలికొస్తే నీ బతుకును రోడ్డుకీడుస్తా.నీ అరాచకాలు, నువ్వు చేసిన నీచ పనులన్నీ బయటపెడతా కేంద్రం నిధులిస్తే...ఆ నిధులను మింగి సిరిసిల్లను వరదల్లో ముంచుతున్నరు.రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో సిరిసిల్లకు నయాపైసా ఇయ్యలే.కాంగ్రెస్ వద్ద నయాపైసా లేదు... వాళ్లకు ఎందుకు ఓటేయాలి అందుకే 6 గ్యారంటీలను అమలు చేయలేకపోతున్నారు. మళ్లీ ఓట్ల కోసం మోసపూరిత హామీలతో మీ ముందుకొస్తున్నారు.కాంగ్రెస్ దొంగ హామీలను నమ్మి మోసపోతే 5 ఏళ్ల అరిగోస తప్పదు

# మద్యం మత్తులో వాహనం నడిపితే కటకటాలే.

**- పెట్టీ కేసుల్లో జైలు శిక్ష.**



మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 04 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
సిద్దిపేట 2వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వ్యక్తికి కోర్టులో హాజరుపరిచారు. ఈ విచారణలో భాగంగా కోర్టు నిందితుడికి 5 రోజుల జైలు శిక్ష విధించడమైనది.

**నిందితుడికి జైలు శిక్ష:**
మిట్టపల్లి శ్రీకాంత్ అనే వ్యక్తి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు లో 5 రోజుల జైలు శిక్ష , ఇప్పటివరకు 4 పెట్టి కేసులు ఉన్నందున సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు నందు హాజరు పరచగా మెజిస్ట్రేట్ 70డీ జూ యాక్ట్ లో అదనంగా మరో రెండు రోజులు కలిపి మొత్తం ఏడు రోజులు జైలు శిక్ష విధించారు. ఈ సందర్భంగా సిద్దిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని, చలానాలు సకాలంలో చెల్లించాలని సూచించారు. ఇకపై పెట్టీ కేసుల్లో ఓపెన్ ప్రదేశాలలో మద్యం సేవించడం , న్యూసెన్స్ చేయడం వాటిలో కూడా నిందితులను జైలుకు పంపడం జరుగుతుందని, కేవలం ఫైన్ తో వదిలిపెట్టకుండా, కఠిన శిక్షలు అమలు చేయడం ద్వారా నేరాల నియంత్రణే లక్ష్యంగా సిద్దిపేట పోలీసులు పనిచేస్తున్నారని తెలియజేశారు.

# అక్రమ ఆక్రమణలు తొలగించాలి...!

**- తహసిల్దార్‌కు సర్పంచ్ వినతి**

మేకార్తి దినపత్రిక



సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలోని పిచేర్యాగడి పాత తాండ గ్రామ శివారులో ఉన్న సర్వే నంబర్--100 నరసింహారెడ్డి చెరువులో జరిగిన అక్రమ ఆక్రమణలను వెంటనే తొలగించి, చెరువును అసలు విస్తీర్ణంలో పునరుద్ధరించాలని తాండ సర్పంచ్ రామావత్ భీమి బాయి,సోమవారం తహసిల్దార్ సుప్రియ కు వినత పత్రం అందజేశారు. గ్రామంలోని నరసింహారెడ్డి చెరువు గతంలో సుమారు 15 ఎకరాల విస్తీర్ణంలో ఉండేదని ప్రస్తుతం అక్రమ ఆక్రమణల కారణంగా దాని విస్తీర్ణం సుమారు 7 ఎకరాలకు మాత్రమే పరిమితమైందని తెలిపారు. వర్షాకాలంలో నీటి నిల్వలు తగ్గిపోవడంతో పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులతో సమగ్ర విచారణ జరిపించి,చెరువుపై జరిగిన అక్రమ ఆక్రమణలను పూర్తిగా తొలగించి,నరసింహారెడ్డి చెరువును అసలు విస్తీర్ణంలో పునరుద్ధరించేందుకు తగిన చర్యలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్ పలుగోన్నారు.

# శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

**- ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్**

మేకార్తి దినపత్రిక




నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. గ్రూప్- 1 ఉద్యోగానికి ఎంపికైన వారు ప్రతి ఒక్కరు శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. అచ్చంపేట పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ శిక్షణ కేంద్రంలో హైదరాబాద్ మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెండు రోజుల క్షేత్ర సాయి సోమవారం ఆయన ప్రారంభించారు. అచ్చంపేట ప్రాంత అభివృద్ధి కోసం ఈ శిక్షణా తరగతులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు గిరిజన సంక్షేమ శాఖ శిక్షణ కేంద్రం యాజమాన్యం మరియు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకులు శంకర్ జి గారి వర్ధంతి

**- ఆయన మరణం పార్టీకి తీరనిలోటు అంటున్న కార్యకర్తలు**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామానికి చెందిన దివాంగత బిజెపి నాయకులు శంకర్జీ గారి వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. నల్లమల్ల ప్రాంతంలో బిజెపి పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు మరువలేను అని, అదేవిధంగా ఆయన పార్టీలో ఉన్నప్పుడు చాలా చురుకుగా పనిచేసేవాడని యువత కు అన్ని విధాలుగా ప్రోత్సహించేవాడని ఆయన మరణం పార్టీకి తీరని లోటు అని సీనియర్ నాయకులు మంగ్యా నాయక్, మండికారి బాలాజీ అన్నారు. శంకర్ జి గారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మండికారి బాలాజీ, మంగ్యా నాయక్, రేనయ్య, శీను నాయక్, రామచంద్రయ్య, శ్రీనివాస్ గౌడ్, శంకర్ మాదిగ, అంతటి వెంకటేష్, చందులాల్ తదితరులు పాల్గొన్నారు.
బాధిత కుటుంబానికి 13 వేల ఆర్థిక సాయం

# కార్యాలయాలు ప్రారంభించిన ఎమ్మెల్సీ రమణ

మేకార్తి దినపత్రిక, ఫిబ్రవరి 04 సిరిసిల్ల రూరల్ రిపోర్టర్ సతీష్




సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల సందర్భంగా సిరిసిల్ల పట్టణ కేంద్రం లోనీ వివిధ వార్డులలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాలు ప్రారంభించిన ఎమ్మెల్సీ . రమణ , సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తోట ఆగయ్య నాఫోస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు గారు, రాష్ట్ర నాయకులలు గూడూరి ప్రవీణ్ నరసరావు నరసింహారావు పట్టణ అధ్యక్షులు చక్రపాణి మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడపగడపకు ప్రచారం పదవ వార్డు మాజీ కౌన్సిలర్ పట్లోళ్ల రేఖ- ప్రవీణ్ కుమార్

**- మున్సిపల్ ఎన్నికల సమరం**

మేకార్తి దినపత్రిక

ఆందోల్- జోగిపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పదవ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్లోళ్ల రేఖ - ప్రవీణ్ కుమార్ సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది ఏళ్లలో జరగని అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోపే చేసి చూపిందని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని, అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. ప్రచారంలో భాగంగా పదవ వార్డులో పర్యటిస్తుండగా మహిళలు, యువకులు, భారీ సంఖ్యలో ఆమె వెంట ప్రచారంలో పాల్గొన్నారు.ఇప్పటికే పదవ వార్డులో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు 22 మంజూరు చేయించడం



జరిగిందని వారు తెలిపారు.మంజూరైన ఇండ్లు వివిధ నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. ఎన్నికలు ముగిసిన తర్వాత ఇంకా కొత్తగా ఇల్లు కట్టుకునే వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపిస్తామని వార్డు ప్రజలు, స్థానికులు హామీ ఇచ్చారు. ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించి ఎన్నికలలో గెలిపిస్తే ఆందోల్ - జోగిపేట మున్సిపల్ పరిధిలోనే పదవ వార్డును మరింత బాధ్యతగా అభివృద్ధి చేస్తాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు యువకులు, పట్టణ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.
3

# పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేకూరుతుందనే భరోసా కల్పించాలి**
**- పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

మేకార్తి దినపత్రిక

పాల్వంచ:జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ను సోమవారం ఆకస్మికంగా సందర్శించడం జరిగింది.ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు



పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.5 ఎస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులను ఒక క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని అన్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి,పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.వర్టికల్స్ వారీగా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే అధికారులు,సిబ్బంది పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రమాద నివారణా చర్యలు చేపట్టాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.అనంతరం అక్కడ విధులలో ఉన్న సిబ్బంది సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ సీఐ సతీష్,ఎస్సై శ్రీనివాస్, టీజీఎస్పీ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# పూరి లో జరిగిబోయే బి ఎం ఎస్ జాతీయ మహా సభలను విజవంతం చేయండి

**- బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్**

మేకార్తి దినపత్రిక

ఒడిస్సా రాష్ట్రం పూరి లో ఈనెల 6 నుండి 8 వరకు జరగబోయే బి ఎం ఎస్ జాతీయ మహా సభలను విజవంతం చేయాలని బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్ పిలుపునిచ్చారు.కరీంనగర్ లో బి ఎం ఎస్ ఆర్ ఏ కార్యాలయం లో సోమవారం రోజున బి ఎం.ఎస్ నేతల ముఖ్య సమావేశం జరిగింది. ఈ




సమావేశానికి ముఖ్యఅతిథి గా హాజరైన పప్పుల సురేష్ మాట్లాడుతూ భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ మహా సభలను విజవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. దేశ నలు మూలల నుండి 2500 మంది ప్రతినిధులు , వివిధ దేశాల నుండి విదేశీ ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు.. బిఎంఎస్ ప్రపంచం లో అతి పెద్ద స్వతంత్ర కార్మిక సంఘం కాబట్టి కార్మికుల శ్రేయస్సు కోసం మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కార్మికుల సంస్కరణల గురించి పలు చర్చలు జరిపి తీర్మాణాలు చేసే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, నాయకులు ఆముదుర్తి రవి, శ్రీనివాస్, రంజిత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం భారతీయ మెడికల్ అండ్ సేల్స్ రిప్రెసెంటేటివ్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా బొప్పరాతి రవితేజ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ మెడికల్ రిప్రెసెంటేటివ్స్ సమస్యల సాధన కోసం కృషి చేస్తానన్నారు. నా ఎన్నిక కు సహకరించిన బి ఎం ఎస్ నాయకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.

# రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా సార్వత్రిక సమ్మె

**- దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు**

మేకార్తి దినపత్రిక




నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో హమాలీ వర్కర్స్ యూనియన్ సమ్మెకు పిలుపునిచ్చింది. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 12న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను ఏప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి శంకర్ నాయక్ కోరారు. బయట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో సోమవారం సమ్మెకు సంబంధించిన హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సంబంధిత శాఖ అధికారికి సమ్మెకు సంబంధించిన నోటీసును అందజేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోర్టులను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల కోసం అందరూ ఏకం కావాలని ఆయన కోరారు. 12 న జరిగే సార్వత్రిక సమ్మెకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి శంకర్ నాయక్ తో పాటు సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి రాములు, హమాలి వర్కర్స్ యూనియన్ సభ్యులు, ఇక నాయకులు పాల్గొన్నారు.

# స్మార్ట్‌ఫోన్ లేకున్నా యూరియా బుకింగ్

**- గీసుకొండ సొసైటీ వినూత్న సేవలు**
**- అధికారుల ఆదేశాలతో సెక్రటరీ ప్రత్యేక చొరవ -- రైతులకు పెద్ద ఊరట**

మేకార్తి దినపత్రిక




రైతులకు ఎరువుల సరఫరాలో పారదర్శకత, వేగం తీసుకురావాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా గీసుకొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆదర్శప్రాయ చర్యలు చేపట్టింది. స్మార్ట్‌ఫోన్, ఇంటర్నెట్ సదుపాయం లేని రైతులు యూరియా ఆన్లైన్ బుకింగ్‌లో ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సొసైటీ సెక్రటరీ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సొసైటీ కార్యాలయంలోనే ఒక సిబ్బందిని నియమించి మొబైల్ ఫోన్ ద్వారా రైతుల యూరియా బుకింగ్‌ను నేరుగా నమోదు చేస్తున్నారు. రైతులు ఆధార్, అవసరమైన వివరాలు అందిస్తే వెంటనే ఆన్లైన్ బుకింగ్ పూర్తి చేసి రసీదు అందజేస్తున్నారు. ఈ విధానం వల్ల స్మార్ట్‌ఫోన్ లేని రైతులకు పెద్ద ఊరట లభించగా, మధ్యవర్తుల జోక్యం తగ్గి బ్లాక్ మార్కెట్‌కు అడ్డుకట్ట పడుతోంది. అర్హులైన రైతులకు సమయానికి ఎరువులు అందేలా పారదర్శక వ్యవస్థ ఏర్పడింది. ముఖ్యంగా వృద్ధులు, చిన్న రైతులు ఈ సేవను విస్తృతంగా వినియోగిస్తున్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా భవిష్యత్తులో మరిన్ని డిజిటల్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు సొసైటీ సెక్రటరీ కోల ప్రదీప్ తెలిపారు. గీసుకొండ సొసైటీ అమలు చేస్తున్న ఈ నమూనా ఇతర సహకార సంఘాలకు ఆదర్శంగా నిలుస్తోందని రైతులు అభిప్రాయపడుతున్నారు.



# అలాంటి వారికి నిద్ర ఎలా పడుతుంది -రకుల్ ప్రీత్ సింగ్

బాలీవుడ్‌లో ఎప్పుడూ ఏదోఒక అంశం వైరల్‌గా మారుతూనే ఉంటుంది. ఒకప్పుడు బంధుప్రీతిపై నటీనటులు వారి అభిప్రాయాలను పంచుకున్నారు. కొన్ని రోజుల క్రితం వర్కింగ్ అవర్స్ చర్చనీయాంశమైంది. ఇప్పుడు పీఆర్ వ్యవస్థపై అందరూ కామెంట్స్ చేస్తున్నారు. హిందీ చిత్ర పరిశ్రమలో పీఆర్ వ్యూహాలు మరో స్థాయికి చేరాయని పేర్కొంటున్నారు. తాజాగా నటి రకుల్ ప్రీత్ సింగ్ (ఝఎబశ్రీ్రాతీవవ్ వాఱఅస్త్రష్ట్ర) ఓ ఇంటర్వ్యూలో పబ్లిసిటీ సంస్కృతిపై స్పందించారు.

"పీఆర్ వ్యవస్థలు ఒక స్థాయి వరకూ మాత్రమే పనిచేయగలవు. మనం కష్టపడి పని చేసినప్పుడే దానికి తగిన ఫలితం వస్తుంది. గతంతో పోలిస్తే హిందీ చిత్ర పరిశ్రమలో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. డబ్బు చెల్లించి ఇతరులపై బురద చల్లుతున్నారు. ఇంత నెగెటివిటీ సృష్టించే వాళ్లకు నిద్ర ఎలా పడుతుంది. వాళ్లకు మనస్సాక్షి ఉండదా అని ఎప్పుడూ అనుకుంటాను. ఇలాంటివారు ఎప్పటికైనా ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు. నేను స్వయంగా ఎదిగి ఈ స్థాయికి వచ్చాను. నాకు పీఆర్ అవసరం లేదు" అని అన్నారు.

ఇక ఫొటోగ్రాఫర్లపై కూడా రకుల్ అసహనం వ్యక్తంచేశారు. తాను ఒకే జీన్స్‌ను నెలకు ఐదు సార్లు వేసుకుంటానని అన్నారు. ఈ విషయాన్ని కూడా ఫొటోగ్రాఫర్లు పరిశీలిస్తున్నారని, వారికి హద్దు ఉండాలని చెప్పారు. తాను దుస్తులకు అధిక ప్రాధాన్యం ఇవ్వనని తెలిపారు.



# గోల్‌మాల్‌లో విలన్‌గా 'అక్షయ్'?

గతేడాది 'స్కైఫోర్స్', 'కేసరి: ఛాప్టర్ 2', 'జాలీ ఎల్ఎల్‌బీ 3'తో పాటు పలు చిత్రాలలో వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకుల్ని అలరించాడు బాలీవుడ్ అగ్ర హీరో అక్షయ్ కుమార్. ఆయన తదుపరి సైఫ్ అలీఖాన్‌తో కలిసి 'హైవాన్' చిత్రం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో ఆయన ప్రతినాయక ఛాయలున్న పాత్రలో కనిపించనున్నట్లు ఎప్పట్నుంచో జోరుగా ప్రచారం జరుగుతోంది. దీనిపై చిత్రబృందం నుంచి స్పష్టత రానప్పటికీ.. తాజాగా మరో హిందీ చిత్రంలో అక్షయ్ విలన్‌గా నటించనున్నట్లు తెలుస్తోంది. "గోల్‌మాల్' కామెడీ ఫ్రాంచైజీలో భాగంగా 'గోల్‌మాల్ 5' సినిమా రూపొందుతోంది. ఈ చిత్రాన్ని అజయ్ దేవగణ్ ప్రధాన పాత్రలో రోహిత్ శెట్టి తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో అక్షయ్ ప్రతినాయక పాత్ర పోషించనున్నారు. ఇందులో ఆయన పాత్ర కథని నడిపించే తీరు ఆకర్షణగా నిలుస్తాయి. మునుపటి చిత్రాలలోని కామెడీతో పోల్చితే ఇది భిన్నంగా ఉంటుంది. ఈ సినిమా చిత్రీకరణని త్వరలోనే ప్రారంభించనున్నారు"అని సన్నిహిత వర్గాల సమాచారం. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అక్షయ్ 'భూత్‌బంగ్లా', 'వెల్‌కమ్ టు ది జంగిల్' చిత్రాలతో త్వరలోనే థియేటర్లలో సందడి చేయనున్నారు.




# పారిశుద్ధ్య కార్మికురాలి నిజాయతీకి సూపర్ స్టార్ కానుక

తనకు దొరికిన బంగారాన్ని పోలీసులకు అప్పగించిన పారిశుద్ధ్య కార్మికురాలి నిజాయతీని సూపర్ స్టార్ రజనీకాంత్ మెచ్చుకోవడంతో పాటు బంగారు గొలుసును కానుకగా అందించారు. చెన్నై మహానగర పాలకసంస్థలో కార్మికురాలిగా పనిచేస్తున్న పద్మ (50) ఇటీవల తనకు రోడ్డుపై దొరికిన 45 తులాల బంగారాన్ని పోలీసులకు అప్పగించి పలువురు మన్ననలు అందుకున్నారు. తాజాగా ఆమెను అగ్ర కథానాయకుడు రజనీకాంత్ సన్మానించారు. తన ఇంటికి పిలిచి ఆమెతో ఆప్యాయంగా మాట్లాడిన రజనీకాంత్ ఆమెకు ఒక బంగారపు గొలుసును కానుకగా ఇచ్చారు. ఇక పద్మకు భారత తపాలా శాఖ ఇటీవల అరుదైన గౌరవాన్ని అందించింది. ఆమె ఫొటోతో కూడిన ప్రత్యేక పోస్టల్ స్టాంపును విడుదల చేసింది. ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ద్వారా ఆమెకు రూ.15 లక్షల ప్రమాద బీమా పాలసీని కూడా అందించారు. ఆమెను అభినందిస్తూ ప్రభుత్వం తరఫున రూ.లక్ష నగదు బహుమతిని చెక్కు రూపంలో అందించించిన సంగతి తెలిసిందే.

# ఓటీటీలో ఈ వారం

కొత్త వారం.. కొత్త కథల కోసం సిద్ధమా? అయితే ఓటీటీలు కూడా విభిన్న కంటెంట్‌తో రెడీ అంటున్నాయి. ఇదంతా ఈ వారాంతం అలరించే కథల గురించే. ఎప్పటిలాగే ఈ వారం కూడా వైవిధ్యమైన సిరీస్‌లు, సినిమాలతో సినీప్రియుల్ని నాన్‌స్టాప్‌గా ఎంటర్‌టైన్ చేయడానికి సిద్ధంగా ఉన్నాయి ఓటీటీలు.

## రాజాసాబ్ వచ్చేస్తున్నాడు



"మన టైమ్ స్టార్ట్ అయ్యింది" అంటూ గత నెల థియేటర్లలో 'రాజాసాబ్' చిత్రంతో సందడి చేశారు అగ్రహీరో ప్రభాస్. ఆయన ప్రధాన పాత్రలో మారుతి దర్శకత్వం వహించిన చిత్రమిది. మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, నిధి అగర్వాల్ కథానాయికలు. టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. హారర్, కామెడీ, రొమాన్స్.. లాంటి అన్ని రకాల భావోద్వేగాలతో



రూపొంది ప్రేక్షకుల ముందుకొచ్చిందీ చిత్రం. ఇప్పుడిది శుక్రవారం నుంచి జియోహాట్‌స్టార్ వేదికగా మీ ఇళ్లలో సందడి చేయడానికి సిద్ధమైంది.

## మూడు ముళ్ల కోసం తిప్పలు

ఓ వైపు కాబోయే భార్య.. మరోవైపు ప్రియురాలు.. ఇలా ఇద్దరి మధ్య నలిగిపోయిన ఓ యువకుడి కథే 'నారీ నారీ నడుమ మురారి' సినిమా. శర్వానంద్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రాన్ని రామ్ అబ్బరాజు తెరకెక్కించారు. సంయుక్తా మేనన్, సాక్షి వైద్య కథానాయికలు. సంక్రాంతి సందర్భంగా థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా సినీప్రియుల్ని నవ్వుల్లో ముంచెత్తింది. ఇందులో ఇద్దరు భామల మధ్య నలిగిపోయే ప్రేమికుడిగా శర్వా కనిపించిన తీరుకు అభిమానులు ఫిదా అయ్యారు. ఈ రొమాంటిక్ కామెడీ సినిమా బుధవారం నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో అలరించనుంది. మరి శర్వానంద్ మూడు ముళ్ల కోసం పడిన తిప్పలేమిటో మీరూ చూసేయ్యండి.



# దలైలామాకి కమల్ హాసన్ అభినందనలు

సంగీత ప్రపంచంలోనే గ్రామీ అవార్డుల వేడుకను ప్రతిష్టాత్మకంగా భావిస్తుంటారు. ఇందులో భాగంగానే 68వ గ్రామీ అవార్డుల వేడుకలు అమెరికాలో ఘనంగా జరిగాయి. ఎంతో మంది సంగీత ప్రియుల మధ్య సందడిగా జరిగిన ఈ అవార్డుల ఉత్సవంలో టిబెట్ బౌద్ధమత గురువు దలైలామాకు ప్రత్యేక గౌరవం లభించింది. బెస్ట్ ఆడియో బుక్, నెరేషన్ అండ్ స్టోరీ టెల్లింగ్ రికార్డింగ్ విభాగంలో ఆయనను గ్రామీ అవార్డు వరించింది. 'మెడిటేషన్– ది రిఫ్లెక్షన్స్ ఆఫ్ హిజ్ హోలీనెస్ ది దలైలామా' అనే ఆల్బమ్‌కు గాను దలైలామాకు ఈ పురస్కారం దక్కింది. 90ఏళ్ల వయసులో తొలి గ్రామీ అవార్డు అందుకుని అందరి దృష్టినీ ఆకర్షించిన దలైలామాకు అగ్రహీరో కమల్‌హాసన్ అభినందనలు తెలిపారు. "ప్రపంచలోని మేధో నాయకులలో ఒకరు.. గౌరవనీయమైన కళాకారులతో చేరడం చూసి గర్వపడుతున్నా. ఆయన పదాలు ప్రపంచ సంగీతానికి మరింత అర్థాన్ని జోడిస్తాయ"ని ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు కమల్ హాసన్. ఈ ఏడాది భారత దేశం నుంచి ప్రముఖ సితార్ వాయిద్య కళాకారిణి అనౌష్క శంకర్, సిద్ధాంత్ భాటియా, చారుసూరి పలు విభాగాల్లో నామినేషన్లు దక్కించుకున్నప్పటికీ గ్రామీ పురస్కారాన్ని సొంతం చేసుకోలేకపోయారు. అనౌష్క శంకర్ 'దే బ్రేక్', 'చాప్టర్ 3: వి రిటర్న్ టు లైట్' అనే ఆల్బమ్స్‌కి గానూ రెండు నామినేషన్లు అందుకున్నారు.

# అది నా వ్యక్తిగత విషయం

త్వరలోనే పెళ్లి పీటలెక్కబోతుందంటూ నటి మృణాల్ ఠాకూర్ వరుసగా వార్తల్లో నిలుస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ వార్తలను మృణాల్ ఖండించింది. సిద్ధాంత్ చతుర్వేది ఆమె జంటగా నటించిన చిత్రం 'దో దివానే సెహర్ మే'. ఈ సినిమా ఈ నెల 20న విడుదలకానున్న సందర్భంగా ప్రచారంలో భాగంగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో దీనిపై స్పందించింది మృణాల్. ప్రేమికుల రోజున మీ వివాహమంటూ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న వార్తలపై మీ స్పందనేంటి.. అనే ప్రశ్నకు "నన్ను ఎవరూ పిలవలేదు ఆ పెళ్లికి. నేను ఈ రూమర్స్ అన్నీ చూస్తూ చాలా నవ్వుకుంటున్నాను. ఇలాంటివి సృష్టిస్తున్న వాళ్లందరికీ థ్యాంక్స్. మీరంతా నా కోసం ఫ్రీ పీఆర్ చేస్తున్నారు. దీనిపై నేను చెప్పాలనుకుంటున్నదేంటంటే.. మీరు అనుకుంటున్నట్లు అది నిజం కాదు. కావాలంటే ఫిబ్రవరి 14న మీరే చూస్తారు. నేను పెళ్లి చేసుకుంటే ఆ వార్తని శ్రీ గణేశుడితో పాటు అభిమానులతోనూ తప్పకుండా పంచుకుంటాన"ని మృణాల్ చెప్పుకొచ్చింది.ఇప్పుడు మీ జీవితంలో ప్రేమ ఉందా? అనే ప్రశ్నను మృణాల్ 'అది వ్యక్తిగత ప్రశ్న' అంటూ చిరునవ్వుతో దాటవేసింది. గతంలోను మృణాల్ ఓ ఇంటర్వ్యూలో తన మాజీ ప్రేమికుడి గురించి ప్రస్తావించింది. తనది దూకుడు స్వభావమని, నటించడం అతనికి ఇష్టంలేదని చెప్పడంతో బ్రేకప్ చెప్పినట్టు తెలిపింది. అతను పెరిగిన కుటుంబ వాతావరణం వల్ల తన మనస్తత్వం అలా ఉందని అతని తప్పేం లేదని.. భవిష్యత్తులో పిల్లలు కూడా అదే భావనలతో పెరుగుతారని విడిపోయామని పంచుకుంది. ఈ నిర్ణయం పట్ల తను ఏ మాత్రం బాధపడలేదని వెల్లడించింది.



PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com